దేశంలోనే ప్రముఖ మెడికల్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 343 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శనివారం 07 డిసెంబర్ 2024



- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీలు, పదోన్నతులు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

**హైదరాబాద్,6 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ వివరాలు 2లో

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

- అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ : మాజీ సీఎం కేసీఆర్




## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

- చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం







## సచివాలయంలో 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

- ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
- పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, వివరాలు 2లో

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




## టీజీపీఎస్సీ పదవి బాధ్యతలు స్వీకరించిన బుర్ర వెంకటేశం....




## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం



**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

## లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించిన కోర్టు

**- నేడు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలించనున్న పోలీసులు**

**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటి షన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తు తం చర్ల పల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారా బాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి ఆహ్వానం

**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు. ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

## సచివాలయంలో 9న విగ్రహావిష్కరణ

**● కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం ● తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం**

**● మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## టీజీపీఎస్సీ పదవి బాధ్యతలు స్వీకరించిన బుర్ర వెంకటేశం....

**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):**నిరుద్యోగులు, ఉద్యోగస్తుల కోసం టోల్ ఫ్రీ నంబర్ అమ ల్లోకి తెస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం చెప్పారు. ఇవాళ కమిషన్ భవనంలో ఆయన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించా రు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.. ఈ పదవిలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. తాను ఐదున్నరేండ్ల పాటు పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని, అందరూ బాగా చదుకొని ధైర్యంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పి స్తామని మాయమాటలు చెబితే నమ్మొద్దని, పోలీసు లకు ఫిర్యాదులు చేయాల ని చెప్పారు. పరీక్షల నిర్వ హణను స్పీడప్ చేస్తామని చెప్పారు. తనకు ఐఏఎస్ లో 15 వ ర్యాంకు వచ్చింద ని గుర్తు చేశారు. తనకు ఇంకా మూడున్న రేండ్లు సర్వీసు ఉన్నా నిరుద్యోగుల కోసం టీజీపీ ఎస్సీ చైర్మన్ గా జాయిన్ అయ్యానని అన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని వివరిం చారు. తన కలను ఎలా సాకారం చేసుకున్నానో.. నిరుద్యోగు ల కలను అదే విధంగా సాకారం చేస్తానని చెప్పారు. ఇప్పటి వరకు తప్పులు చేసిన వారు ఎవరైనా కమిషన్ ఉంటే స్వచ్ఛందంగా తప్పుకో వాలని సూచించారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

**● అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం ● బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ : మాజీ సీఎం కేసీఆర్**

**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం



ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

# 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివాని సింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీ లో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి. విలీన ప్రక్రియతో రెండు, మూడు నెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

**● ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?**

**● నామ్మీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహనీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు.

# రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

**● చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి**

**● మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం**



**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

**● ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## దేశ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, స్వేచ్ఛ, సమానత్వం హక్కులను అందించి రక్షణ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అనిమాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా హన్మకొండ అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా హక్కులను కల్పించి ప్రతీ ఒక్కరికి రక్షణ కల్పించారాని తెలిపారు. ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపర్చిన గొప్ప జ్ఞానీ అంబేద్కర్ గారని అన్నారు. ఈ రోజు ప్రతీ ఒక్కరం తల ఎత్తుకొని జీవించ గలుగుతున్నాం అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అని, అలాంటి రాజ్యాంగంపై ఇప్పుడు దాడి జరుగుతున్నదని అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని దానిని మనందరం ఐక్యమత్యంతో సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనిస్తూ.. అయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత సాగర్ గ్రామంలో శివాలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో అనంత పద్మనాభ స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాల పున నిర్మాణ పనులకు శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని, పరమశివునికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ను, అతిథులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, మాజీ జడ్పీ చైర్మన్ ధన్వంతి, లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ తంగేళ్ళపల్లి తిరుపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి, మడిపెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ విజయ్, నాయకులు సురేందర్ రెడ్డి, కుమార్, చంటి, దయాకర్, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సమ్మయ్య, నరసయ్య, మాధవరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఐలయ్య, లింగయ్య, హసన్పర్తి మండల, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 60 వ డివిజన్ వడ్డెపల్లిలో శుక్రవారం దాదాపు 6.43 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి రూ.కోటి నలభై మూడు లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం, ఐదు కోట్లతో నిధులతో డివిజన్ అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఒకే రోజు దాదాపు ఆరు కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యాకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# దేశంలోనే ప్రముఖ మెడికల్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం

- ది వీక్ బెస్ట్ హాస్పిటల్స్" అవార్డ్స్ 2024 కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య
- సీఎం రేవంత్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నారు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశం లోనే ప్రముఖ మెడికల్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం ఎదుగుతున్నదని, ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని డాక్టర్ ఎంపీ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన "ది వీక్ బెస్ట్ హాస్పిటల్స్" అవార్డ్స్ 2024 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లుతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవ రంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో గతంలో ఉన్న రూ. 2 లక్షల రూపాయల వైద్య పరిమితిని రూ. 10 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా లక్షలాది మంది ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తున్నామని అన్నారు. "సిటీ అఫ్ హోప్ అండ్ రైసింగ్ అఫ్ తెలంగాణ" నినాదంతో వైద్య రంగంలో మరిన్ని విజయాలు సాధించడానికి సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం

- ముచ్చేర్ల గ్రామంలో సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చేర్ల గ్రామంలో సుమారు రూ. 30 లక్షల నిధులతో సీసీ రోడ్, డ్రైన్ నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే కే నాగరాజ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ , వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ లకావత్ ధన్వంతిలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజ్ మాట్లాడుతూ..దశల వారిగా అన్ని డివిజన్ల పరిధి లోని విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం, సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయ మాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ వర్ణగంటి అరుణ, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, చిర్ర రాము, ముట్టెడ భరత్, ఐలయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ సేన తూర్పు నియోజకవర్గ అధ్యక్షులుగా పోలేపాక ఉదయ్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్ కి చెందిన నాయకులు పోలేపాక ఉదయ్ ని తూర్పు నియోజకవర్గ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని వెల్లడించారు.

## హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కెఆర్ దిలీప్

- కెఆర్ దిలీప్‌ను అభినందించిన చైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పీసీ డబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కేఆర్ దిలీప్ హన్మకొండ తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా దిలీప్ ని చైర్మన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి బొమ్మినేని రాకేష్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ అద్యక్షులు ఆవుల పవన్ కల్యాణ్,ఐనవోలు, వర్ధన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కత్తి సుధీర్, పత్రి బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వాదంచిన పెద్ది



**ఖానాపూరం, డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని చిలుకమ్మా నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధరవత్ సునీత రాజు, సోదరి మంజుల, బాలు వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ల మండల అధ్యక్షులు కాస ప్రవీణ్, పలు గ్రామాల సర్పంచ్లు,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాజు పాల్గొన్నారు.ద

## ఆకస్మికంగా పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం గన్నేరువరం మండల విద్యాధికారి కే.రామయ్య సందర్శించారు. సందర్శనలో భాగంగా విద్యార్థుల ప్రతిభ ను తరగతుల వారీగా పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. మధ్యాహ్న భోజనమును శుభ్రతతో చేయాలని, నాణ్యమైన భోజనాన్ని ఇవ్వాలని మెనూ ప్రకారం వంటలు చేసి, వారానికి మూడు కోడిగుడ్లు విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...




**మానకొండూర్,డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మానకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, మాజీ సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, మాజీ జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పిట్టల మధు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఇస్కుళ్ళ అంజయ్యాడి, మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,సి డి సి సి ప్రధాన కార్యదర్శి సంపత్, యూత్ కాంగ్రెస్ మానకొండూరు మండల అధ్యక్షుడు కొండ సురేష్, బోడ శేఖర్, పెంట రాజు, ఆరేపల్లి సుమన్, మోదంపల్లి నరసయ్య, మోదంపల్లి బాబు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 7న తెలంగాణ వ్యాప్తంగా ఆటోల బంద్...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఉచిత బస్సు పథకంతో తాము నష్టపోతున్నామని, పెండింగ్లో ఉన్న తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల బంద్‌కు పిలుపునిచ్చారు.అలాగే ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు.

# మొహమ్మద్ జాఫర్‌ని సన్మానించిన ఎంఐఎం పార్టీ యూత్ లీడర్ మజర్ బాబా...



**కరీంనగర్, డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ జాఫర్ ఘన విజయం సాధించి ఎన్నికైన విషయం తెలిసిందే.కరీంనగర్ నగర ఎంఐఎం పార్టీ యూత్ లీడర్ మజర్ బాబా మొహమ్మద్ జాఫర్ ను కలిసి శాలువా,పూల మాలతో సత్కరించి సన్మానించారు, ముందు ముందు ఉన్నతమైన పదవులు పొందాలని సూచించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయం

### - మహనీయుడీ ఆశయాలు కొనసాగిస్తాం: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూరుప్రతినిధి, డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా,తోరూర్ పట్టణంలోని.. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు, సామాజిక అసమానతలు రూపుమాపేందుకు తన జీవితాంతం పోరాడారని తెలిపారు,దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు.ఎమ్మెల్యేవెంట ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.



# చిలుక నగర్‌లో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి: హాజరైన రాగిణి జ్ఞానేశ్వర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 6,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం చిలుక నగర్ డివిజన్ లోని పూజ్య డాక్టర్,, బాబా సాహెబ్, బి,ఆర్, అంబేద్కర్ విగ్రహనికి 68 వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిరి జ్ఞానేశ్వర్ హాజరై వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతు అంబేద్కర్ యొక్క ఆశయాలను, త్యాగాలను అణగారిన వర్గాల కు తెలిసేలా ముందుకు నడిపించే పార్టీ ఒక్క బి ఎస్ పి మాత్రమేనని అన్నారు.అంబేద్కర్ జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరికి తెలిసేలా తెలిసిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు,ఈ గొప్ప కార్యక్రమం లో ఉప్పల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బంధారం బాబు, ప్రధాన కార్యదర్శి మింద్రాల నర్సింగ్ రావు, డివిజన్ సీనియర్ నాయకులు సాయన్న, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్‌కి నివాళి అర్పించిన 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ కి 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్,నివాళి అర్పించారు, ఆయన మాట్లాడుతూ మనము ఈ రోజు ఆయన సేవలను, మహానుభావాన్ని స్మరించుకుంటున్నాము. భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం పాటుపడ్డ మహానాయకుడు, నిమ్న జాతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మనకు స్ఫూర్తినిస్తుంది. ఆయన గౌరవానికి, ఆయన సేవలకు మనం కృతజ్ఞతలు చెబుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సాంఘీక న్యాయం వంటి విలువలను మనం గౌరవిస్తూ నడుచుకోవాలి. అంబెడ్కర్ దార్శనికతను కొనసాగిస్తూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి మనమందరం అంకితభావంతో పని చేద్దాం. ఆ మహనీయుడు వర్ధంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు అని మెండి చంద్రశేఖర్ అన్నారు.

# నేటి యువత,యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

- చైర్మన్,జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూసమాజం లో ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుంది అని, నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ను ,ప్రపంచ మేధావిగా గుర్తించిది అని ఆయన జయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ గొప్ప విషయం. అని ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజ్ గ్రంథపాలకులు మాధవి, సిబ్బంది సాయిబాబా, మహేష్ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# గురువును మించిన దైవం లేరు...

- లక్ష్యం ఉన్నతంగా ఉండాలి....
- కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి...
- సిహెచ్ శ్రీనివాస్ టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు



**కురవి డిసెంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి విద్యార్థి లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, దానిని చేరుకోవడానికి అంకితభావంతో కృషి చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. కురవి మండలకేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో శుక్రవారం జరిగిన స్వయంపాలనదినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బాగంగా 46 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులందరూ వారికి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టు చాలా చక్కగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గురువును మించిన దైవం లేరని, మనం ఏ..రంగంలో విజయం సాధించినా ప్రతి రంగంలోను మనను ముందుకు నడిపే శక్తి గురువు మాత్రమే అన్నారు. కాలం అత్యంత విలువైనదని, ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మంచి గ్రేడింగ్ సాదించిన విద్యార్థులకు తన సోదరుడు స్వర్గీయ భాస్కర్ పేరిట మంచి బహుమతులు అందజేస్తానని శ్రీనివాస్ ప్రకటించారు. స్వయంపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా బి రోజా, కరస్పాండెంట్ దడిగల మణికంఠ, డీఈవోగా అంజి, ఎంఈఓగా బి మౌనిక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అల్వాల కార్తీక్, కరస్పాండెంట్ అల్వాల ఉమా, ఉపాధ్యాయులు వెంకన్న, జ్యోతి, నవ్య, లక్ష్మి, స్వప్న, రేణుక, మనిషా, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు...



**కరీంనగర్, డిసెంబర్ 0 6 (పీసీ డబ్ల్యూ న్యూస్):** భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ లోని అంబేద్కర్ కూడలిలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించడం జరిగింది.

# సొంతింటి కలను సాకారం చేస్తాం

- అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు
- ధర్మబావి నిర్మాణానికి హామీ
- జగ్గయ్యపల్లి గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూరు, డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి వారి చింతను తీరుస్తామన్నారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు సామూహిక మంచినీటి బావి (ధర్మ బావి) నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే గ్రామానికి కావల్సిన సౌకర్యాలు సమకూరుస్తానని, సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు. స్మశాన వాటిక (వైకుంఠ ధామం)కు సరైన దారి లేకపోవడం అంతిమ సంస్కారాల సమయంలో ఇబ్బందులకు గురికావల్సి వస్తున్నదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టి తీసుకు రాగా, ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. అంతేకాకుండా వీవో,కులసంఘాల భవనాలు, సీసీ రోడ్ల పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎం.మల్లయ్య, ఆర్.తిరుమల్ రెడ్డి, కనుకం అశోక్,కోంద్ర సురేష్, దేవేంద్ర, మడుపు ప్రవీణ్ కుమార్, రామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**డోర్నకల్ నవంబర్ 06 (పి.సి డబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డోర్నకల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలికలు,కేజీవిబీ లను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్, స్కూల్ లో పరిసరాలు డైనింగ్ హాల్, వంటగది, తరగతి గదులు, మరుగుదొడ్లు, స్టడీ రూమ్స్, లైబ్రరీ, క్రీడా మైదానం, పరిసరాలను పరిశీలించారు, విద్యార్థులకు మెనో ప్రకారం నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు,వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిత్యవసర వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని, వసతి గృహంలో నిరంతరం విద్యుత్తు సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,స్టాకు వివరాల రిజిస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు,విద్యార్థుల యొక్క ఆరోగ్య, మానసిక పరిస్థితులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు,హాస్టల్లో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫుడ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు,జిల్లాలోని ప్రత్యేక అధికారులు నిత్యం పద్ధతి గృహాలను, అన్ని విద్యాసంస్థలను తనిఖీలు చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం, విద్యలలో నిర్లక్ష్యం వాయిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# అటవీ సంపదను కాపాడడం మన అందరి బాధ్యత

- అటవీశాఖ అధికారి ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాస్

**కురవి డిసెంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం కందికొండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డోర్నకల్ రేంజ్ అటవీశాఖ వారి ఆధ్వర్యంలో అడవులలో మంటల నివారణకై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడమైనది ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ అడవులలో పశువుల కాపరులు, ప్రజలు మంటలు ఏర్పాటుడానికి కారణమైనటువంటి వస్తువులను అటవీ ప్రాంతంలోకి తీసుకు వెళ్లకూడదని రానున్న వేసవిలలో చాలా జాగ్రత్తగా వహించాలని అడవులలో మంటలు రాకుండా చూసుకోవాలని తగు సూచనలు చేశారు. అటవీ సంపదను కాపాడడం మన అందరి బాధ్యత అని వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని ఎవరైనా వాటిని వేటాడితే చట్టరీత్యా చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఎవరైనా అటు వంటి చర్యలకు పాల్పడితే అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎఫ్బి ఓ లు హరి సింగ్ ,ప్రత్యూష, గ్రామ కార్యదర్శి నరేష్ ,ఆశ వర్కర్ మాధవ, గ్రామస్తులు, పశువుల కాపర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గోకుల్ ట్రస్ట్ ద్వారనే అభివృద్ధి సభ్యత్వ నమోదు

- యాదవులకు బేడ్ పాలక్ బీమా అమలు చేయాలి
- యాదవ మహా సభ జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్



**వెల్గటూర్, డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం గోకుల్ ట్రస్ట్ ద్వారనే యాదవ సంఘం కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు చేపడుతామని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అద్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ అన్నారు.అఖిల భారత యాదవ మహా సభ వెల్గటూర్ మండల అధ్యక్షులు మాచర్ల రాజేందర్ యాదవ్ అధ్యక్షతన కోటిలింగాల లో శుక్ర వారం ఏర్పాటు చేసిన సమావేశం లో మల్లేష్ యాదవ్ మాట్లాడారు. అఖిలభారత యాదవ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు మండల శాఖ అధ్యక్షు ల ద్వారా ఇప్పటికే గోకుల్ ట్రస్ట్ ను రిజిస్ట్రేషన్ చేశామన్నారు .దీని ద్వారా గ్రామ యూనిట్ గా మెంబర్షిప్ అనేది గోకుల్ ట్రస్టు ద్వారానే జరుగుతుందని ఈ సందర్బంగా స్పష్టం చేశారు.యాదవ సంఘం పేరుతో ఇప్పటికే కొంత మంది ఊరూరుకు తిరుగుతూ మెంబర్షిప్ అని చెప్పి 200 వసూల్ చేస్తున్నారు. వారి చర్యలు యాదవ కులం ను విచ్చిన్నం చేసేలా ఉన్నా యని విమర్శించారు . యాదవ సంఘం నాయకుల పేరుతో కొంత మంది కులవిచ్చిన్నం చేసి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . యాదవ కులం మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నం చేసే వారి చర్యలను అఖిల భారత యాదవ మహాసభ తరుపున ఖండిస్తున్నట్లు ప్రకటించారు.గతంలో యాదవులకు ప్రభుత్వం ద్వారా బేడ్ పాలక బీమా, గొర్రెలకు ఇన్సూరెన్స్ అమలవుతుండేదన్నారు.ఆ పథకమును బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల ప్పట్టించుకోలేదని విమర్శించారు.ఈ ప్రభుత్వం బేడ్ పాలక బీమాను అమలు చేయాలని గొర్రెలకు ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నుంచి జగిత్యాల జిల్లాగా విభజన జరిగింది. జగిత్యాల లో గొర్రెల కాపరుల సహకార యూనియన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల మేకల మార్కెట్ యార్డులను ప్రతి నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్య దర్శి ముక్కెర కుమార్ యాదవ్, సంఘ కుమార స్వామి మాచర్ల రాజేందర్, ఎలుక రాజు యాదవ్, నక్క లక్ష్మన్ యాదవ్, యాగండ్ల గంగన్న ,గోపు పోచయ్య, రాపాక మహేందర్ ఉన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- టేకుమట్ల ఎస్సై జి ప్రసాద్
- రాజీ మార్గమే రాజ మార్గం
- రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం



**టేకుమట్ల, డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాజీమార్గమే రాజమార్గమని, పగ ప్రతికారాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరు గెలిచినట్లేనని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని,లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తివిభజన కేసులు, కుటుంబపరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్, చిన్న చిన్న దొంగతనాల కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని, రాజీ మార్గమే రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్ష్యలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృథా చేసుకోవద్దని, రాజీపడే వారు వివరాల కోసం పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాదికార సంస్థ పారాలీగల్ వాలంటీర్ అంబాల రమేష్ పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ద్వేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు

- తొర్రూర్ మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే యశశ్విని ఝూన్సీ రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబా జిల్లా తొర్రూర్ పట్టణంలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసిన 23 లక్షల 50 వేల నిధులతో 2 ట్రాక్టర్లు,మరియు 14 లక్షల 44 వెలతో కొనుగోలు చేసిన డోజర్,నూతన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూబిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నారని తొర్రూర్ మున్సిపాలిటీనీ తెలంగాణ రాష్ట్రంలో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, గజానంద్, తునం రోజా, బిజ్జలా మాధవి, కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, అధికారులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# గడపూర్‌లో ఘనంగా అంబెడ్కర్ వర్ధంతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా,హాజిపూర్ మండలంలోని గడపూర్ లో నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా,, భీమ్ రావు అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గడపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడపట్ల మల్లేష్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ కి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ద్యేయంగా రాజ్యాంగ రచన చేసిన ప్రపంచ మేధావి అంబెడ్కర్ అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా కుల,మత,ప్రాంత,లింగ,భాష,రంగు,రూపం అనే భేదాలు లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 12 నుండి 35 వరకు దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కలిగే విధంగా రూపకల్పన చేసిన గొప్ప మేధావి అన్నారు.అలాగే ఇప్పుడున్న సమాజంలో స్త్రీలు స్వేచ్ఛగా వారి హక్కులను పొందుతున్నారంటే ఆయన చేసిన కృషి ఫలితంగానే అని కొనియాడారు.ఆయన భారత దేశంలో జన్మించడం భారతీయులకు గొప్ప వరం అన్నారు. అయన దూర దృష్టితో అలుపెరగని మేధా సంపతితో తన కలాన్నే ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి అనగారిన ప్రజలతో పాటుగా దేశంలోని ప్రజలందరి అభ్యున్నతకై కృషి చేసిన గొప్ప మేధావని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి జాలే రాజలింగు,మాజీ ఉప సర్పంచ్ బేర వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



**కాప్రా, డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 6 12 2024 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై సౌమ్య బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక విజ్ఞాన ఘని అని అన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, కుల వివక్షను భరించి, ఎన్నో త్యాగాలు చేసి, ప్రపంచంలోనే అత్యధిక విజ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తిగా నిలిచారన్నారు. భారతదేశంలో మనువాద సంస్కృతిలో భాగంగా అంటరానితనం దేశాన్ని అధోగతి పాలు చేసిందని అన్నారు. దానికి ప్రతిగా భారతదేశానికి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి దళితులకు రిజర్వేషన్లు కల్పించి కొంతమేరకు ఉపశమనం కలిగించారని చెప్పారు. వారి ఆశయ సాధనలో మేమంతా కృషి చేస్తామని చెప్పారు. ప్రముఖ సామాజిక ఉద్యమ నేత జయరాజు అంబేద్కర్ ఆశయాలను, ఆచరణను సమగ్రంగా వ్యాసరూపంగా రాసి అందరికీ వివరంగా తెలియజేయడం జరిగింది. శ్రీమన్నారాయణ, జి శివరామకృష్ణ, సంపత్ సోమయ్య, లక్ష్మయ్య,కోమటి రవి గారలు ప్రసంగించారు. అధ్యక్షుడు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సకల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నేతగా నిలిచారని చెప్పారు. అమెరికాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ విగ్రహం ప్రతిష్టించి ప్రపంచంలోని సకల వివక్షలకు వ్యతిరేకంగా నిలబడ్డ వ్యక్తిగా కీర్తించారన్నారు. అనంతరం సభికులందరూ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వై సౌమ్య, శోభ, శ్రీనివాసరావు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, కోమటి రవి, జి శివరామకృష్ణ, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నోడల్ జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖ అధికారి రావుల శశిధర్ చారి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానం



**హుజురాబాద్, డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజు వరంగల్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయంలో నూతనముగా బేగంపేట్ డివిజన్ నుండి వరంగల్ నోడల్ జాయింట్ కమిషనర్ గా బదిలీ అయి వచ్చిన రావుల శశిధర్ చారి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో వరంగల్ డివిజన్ టి సి టి ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు గోపి కిషోర్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు గుంటి బిక్షపతి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ టి సి టి ఎన్జీవోస్ సంఘ నాయకులు మహమ్మద్ సలావుద్దీన్ పోల్సాని శ్రీనివాసరావు, పి ప్రవీణ్, జి రమేష్,కృష్ణవేణి, సునీత,మమత ఈ సందర్భంగా వరంగల్ నోడల్ జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖ అధికారి రావుల శశిధర్ చారి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువాలు మరియు బొకేలు స్వీట్లు తినిపించి టిసిటిఎన్జీవోస్ సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో వరంగల్ నోడల్ జాయింట్ కమిషనర్ కార్యాలయం పరిధిలో వరంగల్ ఖమ్మం కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాలలో పనిచేస్తున్న వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల ఏదైనా సమస్యలు ఈ దృష్టికి తీసుకొని వచ్చినచో ఆ సమస్యల పరిష్కారం కొరకు మీ వంతు కృషి చేయాలని వరంగల్ నోడల్ జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖ అధికారి రావుల శశిధర్ చారిని కోరగా నా మట్టు వరకు ఏమైనా నా పరిధిలో సమస్యలు ఉన్నట్లయితే ఆ సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ప్రాంతాలలో కూడా చాలా మంచి పేరు గుర్తింపు ఉన్న అధికారి వరంగల్ నోడల్ జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖ అధికారిగా రావుల శశిధర్ చారి పదవి బాధ్యతలు చేపట్టటం చాలా సంతోషమని ఈ సందర్భంగా వీరితోపాటు సంఘ నాయకులు జి బిక్షపతి, పి శ్రీనివాసరావు, మహమ్మద్ సలావుద్దీన్, కృష్ణవేణి, సునీత, ప్రభాకర్, ప్రవీణ్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళా సాధికతతకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- తొర్రూర్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 6(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తోరూర్ పట్టణంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రసంగిస్తూ మహిళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, బలోపేతం చేయడా నికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 150 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు, ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తుందని,గతంలో డ్వాక్రా మహిళా సంఘాల 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి,గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది, రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా




**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో 7న మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా నిరుద్యోగ యువత ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఐటీ, ఫార్మా, హాస్పిట లిటీ, బ్యాంకింగ్ వంటి పలు రంగాల్లో 50కి పైగా కంపెనీలతో 5,000లకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. కాగా, విద్యార్హత పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

# హనుమకొండ ఎస్బిహెచ్ కాలనీలో ఫ్యాషన్ హౌస్ మల్టీ బ్రాండ్ స్టోర్ ప్రారంభం

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి లోని ఎస్బిహెచ్ కాలనీలో నూతనంగా మేనేజింగ్ డైరెక్టర్ సత్యపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యాషన్ హౌస్ మల్టీ బ్రాండ్ స్టోర్ ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిగ్ బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యమైన దుస్తులతో నగర ప్రజలకు ఫ్యాషన్ హౌస్ మల్టీ బ్రాండ్ స్టోర్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పులి అజయ్ గౌడ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.






# 6 గ్యారెంటీ అబద్ధాలతో ఏడాది దాటవేసిన కాంగ్రెస్ సర్కార్..!

**● తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై బిజెపి హనుమకొండ జిల్లా ఛార్జ్ షీట్ విడుదల!**

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతామని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఛార్జ్ షీట్ విడుదల చేసిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి నేతలు. అనంతరం రావు పద్మా రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలు ఎంతో ఆరాటపడి, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదేండ్లు గత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమయం అయ్యిందని, కుటుంబ పాలన పోవాలని, కేసీఆర్ అవినీతి పోవాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే...వాళు కూడా బీఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చూసిన అహంకారం, నియంతృత్వం, అవినీతి, వైఫల్యాలను కన్నా ఎక్కువగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం అండగా నిలబడుతోందని, జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధి కోసం కేంద్రం అనేక సహకారాలు అందిస్తోందని, రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని, అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు పెడతామని, రానున్న రోజుల్లో ప్రజల తరుపున ఉద్యమాలు చేస్తాం. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల ఆశ చూపెట్టి సంవత్సరం క్రితం అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, అదే కాకుండా వరంగల్లో రైతు డిక్లరేషన్ ప్రకటించిన రైతులకు మొండిచేయి చూపిందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన ప్రజలను వంచనకు గురి చేసిందని, ఇక హనుమకొండ జిల్లా విషయానికి వస్తే.. ఏ ఒక పని కూడా ఈ సంవత్సరం కాలంలో చేసిన దాఖలాలు లేవని





విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కట్టిన కాళోజి కళా క్షేత్రం, గతంలో స్మార్ట్ సిటీ నిధులతో మంజూరైన నయింనగర్ బ్రిడ్జి ని ప్రారంభోత్సవాలు చేసి తన జబ్బలను తాను చరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎంజిఎం, కేంద్ర ప్రభుత్వం నిర్మించిన సూపర్ స్పెషలిటీ హాస్పిటల్లో సరిపడా డాక్టర్లు, సిబ్బంది, సరిపోయే మందులు సరఫరా లేక పేద ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ నగరానికి వచ్చి ఒక ప్రైవేట్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం పేద ప్రజల ఆరోగ్యాల మీద వారికీ ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల కొరకై స్థాపించిన కాకతీయ విశ్వవిద్యాలయంలో నాలుగోవ వంతు కూడా లేని భోదన సిబ్బందితో దీన స్థితిలో నడుస్తు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కోనసాగుతుంటే... ఈ సంవత్సర కాంగ్రెస్ పాలనలో చక్కదిద్దే చర్యలు శూన్యమన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆగిపోయిన కాజిపేట్ ఫాతిమా నగర్ రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఇప్పటికి పూర్తి కాలేదని, ఇందిరమ్మ ఇండ్లని రోజు బాకా ఊదే ముఖ్యమంత్రి హనుమకొండ జిల్లాలో కొత్త ఇండ్ల నిర్మాణం కొరకు ఎటువంటి చర్యలు లేవని, గతంలో కట్టిన ఇండ్ల కేటాయింపులు లేవని,చిన్నపాటి వర్షానికే జలమయం అవుతున్న అనేక నివాస ప్రాంతాలు, హనుమకొండ బస్టాండ్ ప్రాంగణమని, ప్రభుత్వం దీనికి నివారణ చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామని, ఇక్కడి కాంగ్రెస్ నాయకులూ పత్రిక ప్రకటనలకే పరిమితం అవుతున్నారే తప్ప, ఏడాది కాలంలో ఒక్క అభివృధి పని కనబడుటలేదని విమర్శించారు. దేశ విదేశాలు తీరుగుతు హైదరాబాద్ చుట్టూర, కొడంగల్లో పరిశ్రమలు స్థాపన కొరకు ఎం ఓ యు లు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇక్కడికి ఏ ఒక్క ప్రరిశ్రమను తీసుకొనిరాలేకపోయారని, ఇది ఇక్కడి ప్రజా ప్రతినిధుల అసమర్థతకు నిదర్శనం అన్నారు. నగరంలో ఒక వైపు గంజాయి విక్రయం విచ్చలవిడిగా జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి చర్యలు లేక, వీటి పై ఉక్కుపాదం మోపుతాం అని ప్రకటించడం విడ్డురంగా ఉందని, విజన్ 2051 తో వరంగల్ మాస్టర్ ప్లాన్ ఆవిష్కరించి, అభివృద్ధి చేస్తామని ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాల క్రితమే తయారైన 2041 మాస్టర్ ప్లాన్ ను ఆవిష్కరించడం వీరి చేతకాని తనానికి, చిత్తశుద్ధికి నిదర్శనమని, హనుమకొండ హైదరాబాద్ ను అనుసంధానం చేస్తూ నిర్మించిన జాతీయ రహదారికి ఇరువైపులా ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి చర్యలు శూన్యమని దుయ్యబట్టారు. నగరంలో రోజురోజుకి పెరుగుతున్న కుక్కలు, కోతుల, దోమల బెడద, అట్టకెక్కిన పరిశుభ్రత... అని, వరంగల్ టెక్స్టైల్ పార్క్ లో పాతవి తప్ప ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాకపోవడం మీ సంవత్సర పాలనకు నిదర్శనమని, తెలంగాణ రైసింగ్ నినాదంతో పాత అప్పులకు కొత్త అప్పులను చేరుస్తు అప్పులను రైసింగ్ చేస్తున్న వీరి ఏడాది దగా పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీప్రసాద్, రావుల కిషన్, గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, పరకాల కౌన్సిలర్ ఆర్.పి. జయంత్ లాల్, జిల్లా నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్ రావు, బైరి శ్రావణ్ కుమార్, రత్న లక్ష్మి, సంద్ర మధు, చాంద్ పాషా, కందగట్ల సత్యనారాయణ, చొల్లేటి కృష్ణమచారి, తదితరులు పాల్గొన్నారు.

# మతవాదుల చర్యలు భారత రాజ్యాంగ ధర్మశాస్త్రానికి గొడ్డలిపెట్టు

**● జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎం.డి.పాషామియా అధ్యక్షతన జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి ● ఆర్థిక, రాజకీయ, సాంఘీక సమాన, సమగ్ర అభివృద్ధి కలిగిన సమాఖ్య స్వభావాన్ని నెలకొల్పాలని కోరిన ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ**





**జవహర్ నగర్ డిసెంబర్ 6 (పిసీడబ్ల్యూ న్యూస్):** మతవాదుల దుశ్చర్యలో నేల కూలిన అయోధ్య బాబ్రీ మజీద్ ఘటన జరిగి, నేటికి 32 సంవత్సరాలని, అదే సంస్కృతి నేడు దేశావ్యాప్తంగా ఇతర మైనార్టీ మత క్రైస్తవ చర్చీలు, జైను, సిక్కు, తధితర ప్రార్థన దేవాలయలపై కూడ జరుగుతున్న నేపథ్యంలో మత వాదులు చేపట్టే అన్నిరకాల అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండించి, ఈదేశ రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి భారత పౌరుడు, పౌరురాలు ప్రతిన భూనాల్సిన సమయం ఆసన్న మయిందని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం.డి.పాషామియా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకుని 2024, డిసెంబర్-6, శుక్రవారం రోజున స్థానిక మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల చెన్నాపుర్-దేవేందర్ నగర్ లో ముస్లిం కమిటీ సమావేశం జరిగింది. ఎం.డి.పాషామియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విచ్చేసిన ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ ప్రసంగిస్తూ మత ఆవేశం తలకు ఎక్కించుకున్న వాళ్ళు ముస్లిం లైన, క్రైస్తవులైన, హిందువులైన లేదా ఇతర మత వాదులు ఎవరి మాట వినరని, మతభూతం వారిని బలహీనులుగా మార్చి, వారిచేత ఈ అమానుషమైన దుశ్చర్యలకు ఉసిగొల్పేల చేస్తున్నదని అన్నారు. ఇలాంటి ఉన్మాదులు జరిపే విలయతాండవం వలన ఈదేశపు రాజ్యాంగ ధర్మశాస్త్రానికి గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. ఆర్థిక, రాజకీయ, సాంఘీకంగా సమాన, సమగ్రఅభివృద్ధితో పాటు సమాఖ్య స్వభావాన్ని కాలరాచే రాజ్యాధినేతలు ఉన్నంత కాలం సామూహిక విధ్వంసాలు, హత్యలు, అత్యాచారాలతో ప్రజల మౌళిక సమస్యలను పక్కదారి పట్టిస్తునే ఉంటారని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా భావితరాల వారి ప్రయోజన నిమిత్తం పాలనలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం, సంపదలో న్యాయబద్దమైన వాటా, అధికార వికేంద్రీకరణ అనే ప్రజాస్వామ్య మౌలిక లక్షణాల అమలుకు వీలుగా రూపొందించిన 73, 74 రాజ్యాంగ సవరణలకు నేటి పాలకులు గండి కొడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ఒకే ప్రజా, ఒకే రాజ్యం, ఒకే చట్టం పేరుతో కేంద్రంలో తిష్టవేసుకున్న పాలకులు భారత రాజ్యాంగ పీఠాన్నే మార్చి, ఆర్యజాతికి చెందిన మనువాద సిద్దాంతాన్ని అమలు చేయాలనే కుట్రలో భాగంగానే ఎన్.ఆర్.సి., సీ.ఏ.ఏ., ఎన్.పి.ఆర్. లాంటి పౌరసత్వ చట్టాల సవరణల అమలుకు పాల్పడితే ప్రజా ఆగ్రహాన్ని చవిచూడవలసి వచ్చిందని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో గాంధి, నెహ్రూ, అంబేద్కర్ లాంటి మహానీయులు అందించిన ప్రజాస్వామ్య లౌకిక స్ఫూర్తితో మనువాద సిద్ధాంతాన్ని బలంగా తిరస్కరించి, ఈదేశ రాజ్యాంగ ధర్మశాస్త్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మణిపూర్, హర్యానాలో జరిగిన ఘటనలు మతతత్వ శక్తుల క్రూరత్వానికి నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. చట్టబద్ద పాలనలో ఉత్తరప్రదేశ్ బుల్ డోజర్ సంస్కృతిని పెంపొందిస్తున్నారని మండిపడ్డారు. మతమౌఢ్యంతో కళ్ళు మూసుకు పోయి రెచ్చగొట్టే ఉన్మాద చర్యలకు పాల్పడేవారు మతోన్మాద ఉగ్రవాద ప్రేరేపిత చర్యలలో బాగంగా అర్థం చేసుకొని, తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. ఇప్పటికైన కేంద్ర, ఆయా రాష్ట్రాల పాలకులు రాజ్యాంగ బద్దంగా నడుచుకుంటామని చేసిన ప్రమాణాల అనుగుణంగా స్వేచ్ఛ, స్వతంత్ర్య, సర్వమత సౌభ్రాతృత్వానికి పాటుపడాలని, అప్పుడు మాత్రమే ఈదేశ రాజ్యాంగ నిర్మాతకు 68 వర్ధంతి సందర్భంగా సమర్పించే నిజమైన క్రుతజ్ఞతాంజలులు అవుతుందని స్పష్టం చేశారు. ఈపై కార్యక్రమంలో ఇప్టూ షేక్ షావలి, ఐపిఓడబ్ల్యూ పి.సునీత, ముస్లిం వెల్ఫేర్ కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సభ్యులు సైయద్, వహీద్, జమాల్, ఇస్మాయిల్, ముర్తుజా, నాజీమ్, భహుజన రక్షణ సమితి ఎం.డి.జావేద్, నాగమణి తధితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. సమావేశం ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసీ, ఘన నివాళులు అర్పించారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని నిరసన తెలిపిన సర్పంచులు




**గంగాధర, డిసెంబర్ 6 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర్ లో సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ రోజు ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేయడం జరిగింది.సర్పంచుల జేఏసి జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్).మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పులు తీర్చలేక కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు సర్పంచులు అప్పుల్లో ఉన్నారు మేము గెలిస్తే పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామి ఇచ్చారు ముఖ్యమంత్రి అయి సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.శాంతియుతంగా బిల్లులు ఇవ్వాలని అడిగితే అరెస్ట్ లు చేసి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చించారు. ఈ నెల 9న,సోమవారం నుండి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేపడతామని అధిక సంఖ్యలో జిల్లాలోని సర్పంచులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.అనంతరం ఎంపీడీఓ దమ్మని రాము కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసి గౌరవ అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు.మద్దపెల్లి గంగాధర్. ఎండి నజీర్.వేముల దామోదర్.రామిడి సురేందర్.వద్లూరి ఆదిమల్లు.రెండ్ల శ్రీనివాస్.బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి.అముదాల రమణరెడ్డి.రాసూరి మల్లేశం. కొంకటి శంకర్. పొట్టాల కనుకయ్య.పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజీమ్ ఘన విజయం...



**కరీంనగర్,డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అజీమ్ ఘన వి జయం సాధించారు.ఆయనకు ఓ పెన్ కేటాగిరీలో భారీ మెజార్టీ లభించింది.అజీమ్ విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన ఏడాది కాలం సమర్థవం తంగా కొనసాగిందని, ప్రజలకు హామీలైన 6,గ్యారంటీలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా పని చేయ డంతో పాటు పార్టీ పటిష్ఠతకు పాటుపడుతానన్నారు. యువతకు అండగా నిలుస్తూ వారి సమస్యలనుపరిష్కరి స్తానన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకార ంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. తనకు భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు, యువతకు రుణపడి ఉంటానని అన్నారు. అజీమ్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జీవితంపై విరక్తి చెంది బావిలో పడి మృతి చెందిన మహిళ



**గంగాధర,డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గట్టుబత్కూర్ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు గుండా శ్రీనివాస్ %ా /ీ% అంజయ్య %=/ీ% గట్టుబత్కూర్ గారి యొక్కతల్లి గుండా లక్ష్మి %ెా /ీ% అంజయ్య వయసు 61 సంవత్సరాలు అను ఆమెకు గత మూడు సంవత్సరల క్రితం నుండి నరాల వ్యాధి తో బాధపడుతూ వుండగా అప్పటి నుండి కరీంనగర్ లోని పలు దవఖానలో చూపించి మందులు వాడిన కానీ అట్టి వ్యాది నయం కాలేదు. అందువల్ల అప్పుడుప్పుడు ఫిర్యాదుదారు తల్లి బ్రతికి ఏం లాభం లేదు అంటూ బాధ పాడేది ఈ క్రమంలో తేది 06-12- 2024 శుక్రవారం రోజున ఉదయం 10:30 గంటలకి ఫిర్యాదుదారు ఇంటిలో ఎవరు లేని సమయం లో ఇంటి నుండి వెళ్లి గట్టుబత్కూర్ గ్రామ శివారు లోని గ్రామపంచాయతి నల్లాల బావి లో జీవితం పై విరక్తి చెంది అందులో దూకి చనిపోయినది. ఇట్టి సంఘటనపై ఫిర్యాదు దారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినైనది గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపినారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

**- కాలి బూడిదైనా రెండు లక్షల రూపాయల నగదు,12 తులాల బంగారం..**



**టేకుమట్ల, డిసెంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని రామకిష్టాపూర్ (%ు%) గ్రామానికి చెందిన ఎడ్ల పోషాలు ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. శుక్రవారం ఉదయం 7:30 గంటలకు ఎడ్ల పోషాలు మరియు అతని కుటుంబసభ్యులు ఇంటి బయట కూర్చుని ఉండగా ఇంట్లోని ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్ కు గురి అయ్యి మంటలు బీరువాకు అంటుకోగా బీరువాలోని 2 లక్షల నగదు, మరియు 12 తులాల బంగారం,4 బస్తాల బియ్యం,కూలర్, ఫ్రిడ్జ్, బీరువా కాలిబూడిద అయ్యాయి.సుమారు 15 లక్షల ఆస్థినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై గోగికారి ప్రసాద్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని,ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం గన్నేరువరం మండలకేంద్రం నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గన్నేరువరం ఎంఈఓ కె. రామయ్య మాట్లాడుతూ ఇలాంటి దివ్యాంగుల తల్లిదండ్రులు పిల్లల గురించి కలత చెందవద్దని వీరి సంరక్షణ కొరకు భావిత కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శిరీష,పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పడాల రాహుల్ ప్యానెల్దే ఘన విజయం

● యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పడాల రాహుల్ ● కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ముత్యం శంకర్, కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షునిగా పంజాల కృప సాగర్ ● మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షునిగా అట్ల అనిల్ ముదిరాజ్ ● చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షునిగా వోడ్నాల యజ్ఞేష్ పటేల్ ● హుజూరాబాద్ అధ్యక్షునిగా చల్లూరి రాహుల్



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గత సెప్టెంబర్ నెలలో జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలు మండల, నియోజకవర్గం, జిల్లా రాష్ట్ర స్థాయి ఎన్నికలు నిర్వహించారు, ఎన్నికల పలితాలు డిసెంబర్ 4 న విడుదల అయ్యాయి! ఆ పలితాలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పడాల రాహుల్ విజయం సాధించారు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ముత్యం శంకర్ విజయం సాధించగా, కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా పంజాల కృప సాగర్, మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షులు అట్లా అనిల్ ముదిరాజ్, చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్ పటేల్, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా చల్లూరి రాహుల్ ఘన విజయం సాధించారు! 4 నియోజకవర్గాల్లో 20 మండల అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగితే అందులో 18 మండల అధ్యక్షులు పడాల రాహుల్ ప్యానెల్ గెలిచింది, ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అయిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని, తనకి ఓటు వేసి గెలిపించిన తెలంగాణ రాష్ట్ర యువతకి కృతజ్ఞతలు తెలియజేశారు, తాను ఒక్కడినే కాకుండా తన ప్యానెల్ సభ్యులు అందరూ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించి విజయం అందించడం చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ , డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు! తనతో పాటు తన ప్యానెల్ సభ్యులు అంత యువతకు అండగా ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తాం అని, తాను రాష్ట్ర స్థాయి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు! ముత్యం శంకర్ మాట్లాడుతూ గత పోయిన 4 ఏళ్లు పడాల రాహుల్ జిల్లా అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం అనేక ధర్నాలు,దీక్షలు,ఆందోళనలు మరియు యువతకు చేసిన సేవ తన పనితీరుని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేస్తూ ఉంటానని తెలిపారు, గెలుపు ఓటములు సహజం తనతో పాటు పోటీ చేసిన ప్రతీ ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతామని కేంద్రంలో బీజేపీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాటం చేస్తామని తెలిపారు, తమకి మద్దతు ఇచ్చి వోట్ వేసిన కరీంనగర్ యువతకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తప్పుడుకేసులు పెడితే ఊరుకునేది లేదు: మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యుల పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ మాఫియా హద్దులు దాటింది.ఏడాది గడిచింది అన్ని శాఖల పనితీరు గాడి తప్పింది.పోస్టింగులు డబ్బుల మూటలురాష్ట్రవ్యాప్తంగా తీరు ఇక్కడ అదే తీరుఅన్ని శాఖలు నిద్ర వస్తలో ఉన్నాయి.కాంగ్రెస్ వ్యతిరేకత ఉంటే తప్పుడు కేసులు పెడుతున్నారు.అంబేద్కర్ కి నివాళులు అర్పించే స్వేచ్ఛ లేదు హైదరాబాదులోగ్రామీణ స్థాయిలో అరాచకాలు మొదలయ్యాయి. తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదు నర్సంపేట లో పోలీస్ అరాచకాల పట్ల సిపికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాను.విచారణ చేపిస్తా అన్నారు కానీ అరచకాలు పెరిగినాయి.గురువారం నిరసన చేపడితే అరెస్టు చేసి రాస్తారోకో చేసిన అందరి మీద కేసు పెట్టి అర్ధరాత్రి జైలుకు పంపించారు.చట్టాన్ని వ్యతిరేకిస్తే కేసులు పెట్టొచ్చు కానీ అందరిపై కేసు పెట్టడం అన్యాయం 41 సిఆర్పిసి కింద నోటీస్ ఇచ్చి విడుదల చేయాల్సి ఉంది కానీ పోలీసుల కుట్రపూరితంగా తప్పుడు కేసులు పెట్టారు.ఏడాదిలో నర్సంపేటకు ఏం వచ్చిందొ త్వరలో సమావేశం పెట్టి ప్రజలకు తెలియజేస్తాం.80 ఏళ్ల వ్యక్తిపై కేసు పోలీసులకు చట్టాల పైనా అవగాహన లేదా వ్యవస్థను ఏం చేద్దామని అనుకుంటున్నారుఏ వన్ నామాల సత్యనారాయణ ఎలా అవుతాడు న్యాయ వాదులు నవ్వుతున్నారు పోలీస్ల తీరును చూసి కాంగ్రెస్ సంబరాలు ఇవేనా 7ఎండ్లకు శిక్షకు లోబడి ఉంటే స్టేషన్ బెయిల్ ఇవ్వాలి కానీ రిమాండ్ కి ఎలా పంపారు.నర్సంపేట బార్ అసోసియేషన్ కూడా ఈ సంఘటన ఖండించారు. న్యాయవాదులు విధుల బహిష్కరణ చేశారు.లీగల్గా పోరాడుతాం బాధ్యులపై అధికారులపై కేసులు పెడతాం.మెడికల్ కాలేజ్ ప్రారంభంలో నన్ను అరెస్టు చేసినారు పరిధిలు దాటారు ప్రతీకారం ఉంటుంది .ఉద్దేశపూర్వకంగా నాయకత్వాన్ని జైల్లో పెట్టడం ఇదే%శీ%పద్ధతి విజయోత్సవాల సందర్భంగా ఏడాదిగా ఇదే పాలనా ప్రతి కేసు పై కౌంటర్ కేసు వేస్తున్నాం నర్సంపేటలో జరిగే దందాలో పోలీసులు చైన్ సిస్టం అమలు చేస్తున్నారు.పట్టణ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్ క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు, ఎంపిటీసీలు కౌన్సిలర్లు పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ని స్పూర్తిగా తీసుకొని నేటి యువత వారి ఆశయాలు కొనసాగించాలి



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి కుమార్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి వేడుకలు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్దఅంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు దేశానికి , ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని, నేటి యువత ఆ మహానీయుని ఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని ఆయన అన్నారు నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆలోచన విధానాలను ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు నిమ్మల భద్రయ్య , దొమ్మేటి ఓదెలు, బండారి రామస్వామి, అంతడుపుల సారంగపాణి ,బొచ్చు నర్సయ్య, మండల నాయకులు, బండారి కొమురయ్య , బండారి డెన్ని, బండారి కుమార్, బండారి రాజు, బండారి శ్రీనివాస్, బండారి శంకర్, బండారి కుమార్, గుడిమల్ల రమేష్, బండారి కుమార్, మేకల సారయ్య, మేకల రాజు, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు పాల్గొన్నారు

## గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ● డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ గ్యారెంటీ ల గారడీని, 6అబద్దాలు.. 66మోసాలు, 420 హామీలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ సూచన మేరకు యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గంలో దుగ్గొండి మండలం గిర్నిబావి నుండి వయా దుగ్గొండి మండల కేంద్రం, నల్లబెల్లి మండల కేంద్రం మీదుగా నర్సంపేట పట్టణం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ మరియు నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిథిలుగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం మోసపూరితంగా ఆచరణ సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి గెలిచిన కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేసేలా బీజేపీ పార్టీ చేసిందని, వందల కొద్ది హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మాత్రం కేవలం ఆరు హామీల మాట జపిస్తుందని, ఆరు హామీలు కాదు ఇచ్చింది 420 హామీలు అంటూ, కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా ఇచ్చిందో లేదా తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు నిర్ణయించి ముందే డిసైడ్ అయిందో తెలవదు కానీ మోసానికి మారుపేరుగా నిలిచే 420 నంబర్ తీరుగా ఈ హామీలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యక్రమాలు ప్రారంభించాలని. కేవలం సాగదీసే ప్రక్రియలకు పాల్పడకుండా, మాటకు కట్టుబడి ఉండి హామీలను నెరవేర్చాలని డిమైండ్ చేశారు. కేవలం 420 హామీలు ఇచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పైన ఒత్తిడి తీసుకొస్తామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, యాత్ర ప్రాముఖ్ తడక వినయ్, జిల్లా కార్యదర్శి తడుక అశోక్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రెటరీ దయాకర్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు దుంక దువ్వ రంజిత్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, అలాగే వారితో పాటు యువమోర్చా నాయకుల, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల బానిసత్వ సంకెళ్లను తెంచిన యోధుడు అంబేద్కర్

● సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్....

● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని , అణగారిన వర్గాల బానిస సంకళ్లను తెంచిన యోధుడు , సమ సమాజ నిర్మాణ దర్శనికుడు అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం అంబేద్కర్ దేశానికి గొప్పనైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. . దేశ పాలనకు అంబేద్కర్ రాజ్యాంగమే బాటలు వేసిందన్నారు.వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు బిజెపి ఎంతో కృషి చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆ దిశగా విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను , స్పూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జాన పట్ల స్వామి, దండు కొమరయ్య, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చీటీ ఆనంద్ రెడ్డిను ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆరెపల్లి మోహన్...



**మానకొండూర్, డిసెంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలంలోని వాంతాడ్డుల గ్రామంలో చీటీ ఆనంద రెడ్డి తల్లి మృతి చెందారు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ మరియు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడకపెల్లి భూమయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి రాఘవరెడ్డి, పసుల వెంకటి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జికెలో ఘనంగా జ్ఞాన యోధుని 68 వ వర్ధంతి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 6,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్, భారత రత్న,డాక్టర్,,బి, ఆర్, అంబెడ్కర్ కోట మంది జీవితాలలో వెలుగులు నింపితను చీకట్లో కలిసిన రోజు డిసెంబర్6 ఆ మహనీయుని 68 వ వర్ధంతి సందర్భంగాఆర్ జి కె కాలనీ,చైతన్య భూమి ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతు భారత రాజ్యాంగ ప్రదాత,న్యాయ కోవిదుడు,రాజనీతిజ్ఞుడు,సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహ నీయుడని స్మరించుకున్నారు.గుండె ధైర్యం, జ్ఞానంతో ఎన్ని కష్టాలు ఎదురైన తన ఆలోచనకు మరింత పదను పెట్టి ప్రజల కోసం ఎదురు తిరిగి, ఉద్యమం చేశారన్నారు. ప్రజలందరు, స్వేచ్ఛగా జీవించాలని,, సమానమైన హక్కులను రాజ్యాంగంలో పొందపరచారు, మాలసంక్షేమ సంఘం అధ్యక్షుడు మోతే రాజేంద్రప్రసాద్,సలహాదారులు యాటరాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ,కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏనాగరాజు, ఉపాధ్యక్షులు, పోతుల వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్ సెక్రటరీ రాధాకృష్ణ,సంఘసభ్యులు బి.శ్రీనివాస్,కోలాటి రాజు,బి.ఎస్ రావు, అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుక

- పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 06, (పీసీడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత డా??. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి మరువలేనిది.వారు వేసిన అడుగుల్లో వారు ఇచ్చిన రాజ్యాంగ పరిధిలో మానవాళి నడుస్తుంది.వారి ద్వారా ప్రపంచంలోని దేశాలలో భారతదేశం అభివృద్ధి పథంలో పరిగెడుతుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,పట్టణ అధ్యక్షులు,జిల్లా నాయకులు,క్లస్టర్ బాధ్యులు మాజీ ఎంపీటీసీ లు పట్టణ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.